

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523
తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 288 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 29-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు



## రైతుల్ని ఆదుకుందాం

**- పంటల్ని కాపాడుకుందాం - ఎల్ నినో పరిస్థితులపై సీఎం చంద్రబాబు నిర్దేశం - అంచనాకు మించి ప్రభావం: అధికారుల వెల్లడి**

**అమరావతి, జులై 28 (వన్‌నేషన్):** "ఎల్‌నినో ఉపద్రవాన్ని అధికార యంత్రాంగం ఓ సవాల్‌గా తీసుకుని పని చేయాలి. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాలి. అన్నదాతలకు సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందిస్తూ అండగా నిలవాలి. తీవ్ర ప్రభావిత మండలాల్లో బోర్లు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలి." అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వరదలు, తుఫాన్లు వచ్చినప్పుడు ఏ విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నారో.. అదేవిధంగా ఇప్పుడు కూడా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

ఇలాంటి సమయంలో మంత్రుల నుంచి అధికార యంత్రాంగం వరకు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా నింపాలన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎల్‌నినో ప్రభావం, ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు, రైతులకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై సీఎం సమీక్షించారు. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం ఏ మేరకు ఉంటుంది? దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై అధికారులు సీఎంకు వివరించారు. జూలైలో 69శాతం లోటు వర్షపాతం నమోదైందని, రానున్న 3నెలల్లో సరాసరి 35-40శాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. జూన్-నవంబరు మధ్య 84.4 సెంటీమీటర్ల వర్షపాతం

4లో



## అధికారుల నియామకం.. ప్రభుత్వ విచక్షణాధికారం

**- ఆ హక్కును ఎవరూ బలవంతంగా గుంజుకోలేరు - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వారికి అభినందనలు**

**న్యూఢిల్లీ, జులై 28 (వన్‌నేషన్):** "కోర్టు ధిక్కరణ కింద అధికారులను మార్చాలనే నిబంధన ఉంటే.. ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ మీద గతంలో 400 కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కేసులున్నాయి. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు? సోమేశ్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులున్నా నాడు నోరు మెదపని వారు, ఇప్పుడు రాజకీయం చేస్తున్నారు. అధికారులు, ఉద్యోగుల కేటాయింపు.. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనేది సంపూర్ణంగా ప్రభుత్వ విచక్షణాధికారం. ఆ హక్కును ఎవరూ బలవంతంగా గుంజుకోలేరు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తప్పించాలని తెలంగాణ సీఎ?సకు సోమవారం హైకోర్టు సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఏడాదిన్నరలోనే ఆయనపై 63 కోర్టు ధిక్కరణ కేసులు నమోదయ్యాయని, ఆయనను కొనసాగిస్తే చట్టబద్ధ పాలనకు ప్రమాదమని కూడా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తమ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణ 'హైడ్రా' అని కూడా తేల్చి చెప్పారు. న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో మంగళవారం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. న్యాయస్థానాలపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. "బీఆర్ఎస్

3లో

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

**-ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**



**న్యూఢిల్లీ, జులై 28 (వన్‌నేషన్):** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్కలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పలువురు కేంద్ర మంత్రులను, పార్లమెంటు సభ్యులను కలిసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సోమవారం జంతర్ మంతర్ లో ధర్నా నిర్వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు మంగళవారం కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, టీఆర్ ఎస్ పార్టీకి చెందిన వద్దిరాజు రవిచంద్ర తదితరులకు వినతిపత్రాలు అందజేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ పాస్ లను గత కోవిడ్ సందర్భంగా రద్దు చేశారని, ఈ సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తూ జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని వారు కోరారు. జర్నలిస్టులకు, సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించే విషయం పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, పర్కాల సమ్మయ్య గౌడ్, కె.రమాదేవి, పద్మనాభరావు,నాయకులు గోపాల్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.



## దంచికొట్టిన వర్షం

**రోడ్లన్నీ జలమయం**

**హైదరాబాద్, జులై 28 (వన్‌నేషన్):** గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షం దంచికొట్టింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం కురవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైడ్రా, డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ మాన్సూన్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. కుండపోత వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, నాంపల్లి, కోఠి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట, ఎల్‌బీ నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అదే సమయంలో బేగంపేట్, సికింద్రాబాద్, మణికొండ, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కొంపల్లి, ఓల్డ్ సిటీ, అంబర్‌పేట్, కాచిగూడ ప్రాంతాల్లోనూ కుండపోత వర్షం పడటంతో రహదారులపై భారీగా నీరు నిలిచింది. పలుచోట్ల వాహనాలు ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించి, ఉద్యోగులు, ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.

9948222240

# భవన నిర్మాణ కార్మికులకు ఈ-శ్రమ్ కార్డులు అందించిన జనసేన నాయకులు: ప్రేమ కుమార్



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 28 (వన్‌నేషన్):** మంగళవారం ఏ.వి.బి పురం లో గత 2 వారాలుగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో లేబర్ కార్డ్, ఈ-శ్రమ్ కార్డ్ నమోదు చేయించుకున్న భవన నిర్మాణ కార్మికులకు ఇతర కార్మికులకు కూకట్పల్లి నియోజక వర్గం జనసేన పార్టీ కంటెస్ట్ ఎం.ఎల్.ఏ, పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భముగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు కార్మిక కుటుంబాలకు ఆర్థిక రక్షణ ఇస్తాయని అన్నారు. ప్రతి కార్మిక కుటుంబానికి జనసేన ప్రార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, ఏ.వి.బి పురం జనసైనికులు టి. ప్రసాద్ రావు, వై.దనుజయ్, బి. రాము,జి. దుర్యోదన , డి కోటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు ఇంటింటా ప్రచారం

**- టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి - జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న - బిజెపి ఇన్చార్జి ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి.**



**మంత్రాలయం జులై 28 డి కాసిం (వన్‌నేషన్):** మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం దొమ్మల దీన్నే గ్రామంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల విజయాలను ఇంటింటా ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న, బిజెపి పార్టీ ఇన్చార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్ రాఘవేంద్ర రెడ్డి, వాల్మీకి బి లక్ష్మన్న, ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు 4000, 6000 రూపాయలు. తల్లికి వందనం ఇంట్లో ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు. దీపం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. స్త్రీశక్తి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం. చేనేతలకు 200 యూనిట్ల నుంచి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు. ఆటో డ్రైవర్ల సేవలో ఏటా 15 వేల రూపాయలు. అన్నదాత సుఖీభవ ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు. 269 అన్న క్యాంటీన్ ల ద్వారా ఐదు రూపాయలకే భోజనం. పేదలకు 5 లక్షల ఇళ్లు పంపిణీకి సిద్ధంగా మరో 5 లక్షల ఇండ్లు. గీత కార్మికులకు మద్యం షాపులు,వడ్డెర్లకు మైనింగ్ లీజుల కేటాయింపు. ఎన్టీఆర్ వైద్య సేవతో పేదలకు ఉచిత వైద్య సేవలు.

### మత్స్యకారుల సేవలో ఏటా 20 వేల రూపాయలు

ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎన్ నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె పవన్ కళ్యాణ్ గారు, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఎన్ లోకేష్ గారు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సువర్ణ ఆంధ్రప్రదేశ్ గా రూపొదిద్దుకుంటుందని ఎన్ రాఘవేంద్ర రెడ్డి, వాల్మీకి బి లక్ష్మన్న, విష్ణువర్ధన్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోటిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఉలిగయ్య, టిడిపి మండల అధ్యక్షులు సురేష్ నా యుడు,టీడీపీ సీనియర్ నాయకులు వెంకటపతి రాజు, అడి వ ప్ప గౌడు, కౌతాళం మండల నాయకులు, టిడిపి జనసేన బిజెపి పార్టీ కార్యకర్తలు రామలింగ, నాగరాజ్, మహాదేవ్ పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం జీవోతోపాటు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి



**ఎమ్మిగనూరు జులై 28 డి కాసిం వన్ నేషన్ ప్రతినిధి :** పి పి పి విధానానికి వ్యతిరేకంగా దస్తవేజ్ లేఖర్లు పెన్ డౌన్ శాంతియుత దీక్ష కి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపిన వారిలో ఏం సత్యన్నా కేసి జబ్బర్ ఎస్ బాబు, కె ఎల్లప్ప పి వై ఎల్ నాయకులు ఎస్ మునిప్ప వారు మాట్లాడుతూఎమ్మిగనూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టినప్పటి నుండి నేటి వరకు దస్తవేజి లేఖలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటూ ప్రభుత్వానికి ఆదాయాన్ని కూడా ఇస్తూ దస్తవేజి లీకర్లపై జీవో నెంబర్ 3 96 జీవోను తీసుకొచ్చి దస్తవేజి లేఖలను మరియు స్టాంప్ వెండర్ను కంప్యూటర్ ఆపరేటర్లు చాలామంది వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి కి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 3 96 పేరుతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆర్ ఎస్ కె కేంద్రాలను ఏర్పాటు చేయాలని చూస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం జీవోతోపాటు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షమున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నరేంద్ర సత్య రెడ్డి రంగస్వామి నారాయణ మల్లికార్జున స్వామి ప్రసాదు భీమిరెడ్డి సోమేశు శాంతి పీరా మొదలగువారు పాల్గొన్నారు.

# ఘనంగా జైపాల్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి..

### నివాళులర్పించిన బండి రమేష్




**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 28 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేషంగా కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బాలానగర్ వెంకటేశ్వర్ నగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్‌లో తనదైన శైలిలో బలంగా గళం విప్పారని అన్నారు. అపారమైన రాజకీయ అనుభవం, విశ్లేషణా సామర్థ్యంతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన నిజమైన ప్రజానాయకుడని కొనియాడారు. రాజకీయ చతురుడిగా, ట్రబుల్ షూటర్‌గా పేరొందిన జైపాల్ రెడ్డి ఎలాంటి క్లిష్ట సమస్య వచ్చినా చాకచక్యంగా పరిష్కార మార్గాన్ని చూపే నాయకుడని పేర్కొన్నారు. తెలంగాణ ఆకాంక్షను జాతీయ స్థాయిలో బలంగా వినిపించడంలో, రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో కీలకమైందని బండి రమేష్ గుర్తు చేశారు. ఆయన ప్రజాసేవ, రాజకీయ విలువలు, నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, తూము సంతోష్, పులి శివగౌడ్, చంద్ర, నాగార్జున, క్రాంతి, నర్సింగ్, రాము, రమణ, జ్యోతి, శ్రీనివాస్, పార్వతి, ముస్తఫా తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జైపాల్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు

# యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో కర్నూలులో భారీ ర్యాలీ

**- డీఎస్సీ నియామకాలలో అవకతవకలను నిరసిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో కర్నూలులో భారీ ర్యాలీ, నిరసన - విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉద్ధృతం చేస్తాం -- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్**



**కర్నూలు, జులై 28 (వన్‌నేషన్):** డీఎస్సీ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలను నిరసిస్తూ, విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు నగరంలోని ఆర్.ఎస్. రోడ్డు నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారు మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాలలో నెలకొన్న పరిస్థితులు లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయని అన్నారు. ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సిద్ధమైన అభ్యర్థులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. డీఎస్సీ ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న సందేహాలు, అభ్యంతరాలకు ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయిందని ఆరోపించారు. వెంటనే స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ నిర్వహించి అర్హులైన ప్రతి అభ్యర్థికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కూటమి టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల హామీలో ప్రకటించిన నిరుద్యోగ భృతి అమలుపై ఇప్పటికీ స్పష్టత లేదని అన్నారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అనేక పథకాలు నిలిచిపోయాయని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తోందని, ఈ పరిస్థితికి రాజకీయ, పరిపాలనా బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోయువజన విభాగ జిల్లా కార్యదర్శిమధు మోహన్ రెడ్డి, ఎమ్మిగనూరు నియోజక వర్గ యువజన విభాగ అధ్యక్షులు శ్రీ డి. నజీర్ అహ్మద్ గారు,పాణ్యం నియోజకవర్గం యువజన విభాగ అధ్యక్షులు దుర్గా, కోడుమూరు నియోజకవర్గం యువజన విభాగ అధ్యక్షులు ఎంకే వెంకటేష్, మంత్రాలయం నియోజకవర్గం యువజన అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, పత్తికొండ నియోజకవర్గం యువజన విభాగ అధ్యక్షులు అశోక్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు శ్రీ బనవాసి బసిరెడ్డి గారు, కల్లూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బోయ మధు, ఎమ్మిగనూరు నియోజక వర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు శ్రీ బలరాం యాదవ్ గారు, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి శ్రీ సోమశేఖర్ గారు జగదీశ్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ పబ్లిక్సిటీ వింగ్ అధ్యక్షులు సాయికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్ రెడ్డి గారు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ గౌతమ్ గారు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీ ప్రశాంత్ రెడ్డిపోగు గారు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీ కటారుకొండ సాయి కుమార్ గారు, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కడుమూరు గిరీష్ గారు, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి శ్రీ కురువ రంగన్న గారు, రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అలీ హుస్సేన్ గారు, శ్రీ అబ్దుల్ బాషా గారు, శ్రీ నిఖిల్ గారు, శ్రీ దీపక్ గారి తో పాటు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంకురా హాస్పిటల్‌కు చెందిన 9ఎం ఫెర్టిలిటీ

# విజయవాడలో 10వ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం

విజయవాడ, జులై 28 (వన్ నేషన్): నైతిక విలువలు, పారదర్శకత మరియు రోగి-కేంద్రిత సంతానోత్పత్తి వైద్య సేవలకు కట్టుబడి ఉన్న అంకురా హాస్పిటల్‌కు చెందిన 9ఎం ఫెర్టిలిటీ విజయవాడలో తన 10వ ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది.

విజయవాడలోని పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్‌లో ఉన్న అంకురా హాస్పిటల్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ నూతన కేంద్రం ద్వారా విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల దంపతులకు సమగ్ర ఫెర్టిలిటీ మూల్యాంకనం, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన చికిత్సలు, అత్యాధునిక అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ART) సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఈ కేంద్రాన్ని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గద్దె రామమోహన్ గారు ముఖ్య అతిథిగా, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బొండా ఉమామహేశ్వరరావు గారు ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ఎన్‌టీఆర్ జిల్లా జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి (DM&HO) డాక్టర్ ఎ. శ్రవణ్ బాబు గారు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి గారు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. అలాగే వైద్యులు, ఆరోగ్య నిపుణులు, ప్రముఖులు, 9ఎం ఫెర్టిలిటీ మరియు అంకురా హాస్పిటల్ బృంద సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడలో 10వ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం 9ఎం ఫెర్టిలిటీ విస్తరణలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది. సంతాన సాఫల్యం కోసం ప్రయత్నిస్తున్న దంపతులకు అత్యాధునిక ఫెర్టిలిటీ సేవలను మరింత చేరువ చేయాలనే సంస్థ సంకల్పానికి ఇది నిదర్శనం.

ఈ కేంద్రంలో ఫెర్టిలిటీ మూల్యాంకనం, ఒవ్యులేషన్ ఇండక్షన్, ఐయూఐ (IUI), ఐవీఎఫ్ (IVF), ఐసీఎస్ఐ (ICSI), పురుషుల వంధ్యత్వ పరీక్షలు మరియు చికిత్సలు, ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్, రీప్రొడక్టివ్ సర్జరీలు, వ్యక్తిగత ఫెర్టిలిటీ కౌన్సెలింగ్ వంటి సమగ్ర సేవలను అనుభవజ్ఞులైన ఫెర్టిలిటీ నిపుణులు, ఎంబ్రియాలజీ నిపుణులు మరియు అత్యాధునిక సాంకేతికతతో అందించనున్నారు.

ఈ సందర్భంగా 9ఎం ఫెర్టిలిటీ యాజమాన్యం మాట్లాడుతూ, "విజయవాడలో మా 10వ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించడం మా ప్రయాణంలో మరో కీలక ఘట్టం. ప్రతి దంపతుల ఫెర్టిలిటీ ప్రయాణం ప్రత్యేకమైనది. అందుకే నైతిక వైద్య విధానాలు, పారదర్శకత, వ్యక్తిగత చికిత్స మరియు ఆప్యాయమైన సేవలతో వారికి తోడుగా నిలవడమే మా లక్ష్యం. విజయవాడ కేంద్రం ద్వారా మరింత మంది దంపతులు తల్లిదండ్రులు కావాలనే తమ కలను సాకారం చేసుకునేలా చేయాలని ఆశిస్తున్నాము" అని తెలిపారు.

విజయవాడ కేంద్రం ప్రారంభంతో 9ఎం ఫెర్టిలిటీ తన సేవలను మరింత విస్తరిస్తూ, ప్రత్యేక సంతానోత్పత్తి వైద్య సేవలను రాష్ట్రవ్యాప్తంగా కుటుంబాలకు మరింత చేరువ చేస్తోంది.

### 9ఎం ఫెర్టిలిటీ గురించి

అంకురా హాస్పిటల్‌కు చెందిన 9ఎం ఫెర్టిలిటీ నైతిక వైద్య సేవలు, క్లినికల్ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికత మరియు వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన చికిత్సలతో సమగ్ర ఫెర్టిలిటీ మరియు రీప్రొడక్టివ్ మెడిసిన్ సేవలను అందిస్తోంది. ప్రారంభ ఫెర్టిలిటీ పరీక్షల నుంచి అత్యాధునిక అసిస్టెడ్ రీప్రొడక్టివ్ చికిత్సల వరకు ప్రతి దశలో దంపతులకు రోగి-కేంద్రిత విధానంతో సంపూర్ణ సహకారం అందిస్తుంది.

9ఎం ఫెర్టిలిటీ -- తల్లిదండ్రుల కలలకు తొలి అడుగు. అపాయింట్‌మెంట్‌ల కోసం: 9032 555 107 చిరునామా: మొదటి అంతస్తు, అంకురా హాస్పిటల్, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

# రవీంద్రభారతిలో కళల కాంతుల వెల్లువ..

**- కళారాధన ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన" గురు పూజోత్సవం--2026 - నృత్య కళాకారుల అద్భుత ప్రదర్శనలు.. వివిధ డాన్స్ అకాడమీలకు పురస్కారాలు, పాల్గొన్న ప్రతి కళాకారుడికి ప్రశంసాపత్రాలు**




హైదరాబాద్, జులై 28 (వన్‌నేషన్): భారతీయ గురు-శిష్య సంప్రదాయానికి ప్రతీకగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్రభారతి మెయిన్ హాల్ వేదికగా నిర్వహించిన "గురు పూజోత్సవం--2026" అత్యంత వైభవంగా, కళాత్మకంగా ముగిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన అనేక నృత్య అకాడమీలు, వందలాది మంది నృత్య కళాకారులు పాల్గొని తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

ఉదయం ప్రారంభమైన ఈ సాంస్కృతిక మహోత్సవం రాత్రి వరకు కళాభిమానులను అలరించింది. భరతనాట్యం, కూచిపూడి తదితర శాస్త్రీయ నృత్య రూపాలతో పాటు గురు-శిష్య పరంపర గొప్పతనాన్ని చాటిచెప్పే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లు, ప్రశంసలు లభించాయి.


ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. అనుగు నరసింహారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ కొడాలి, అభినయ సత్యభామ ఆచార్య శ్రీ కలాకృష్ణతో పాటు పలువురు సాంస్కృతిక ప్రముఖులు, నృత్య గురువులు, సంగీత విద్వాంసులు, కళాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ డాన్స్ అకాడమీలకు ప్రత్యేక అవార్డులు ప్రదానం చేయగా, ప్రతి కళాకారుడికి పాల్గొన్నందుకు గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేశారు. నృత్య గురువులను ఘనంగా సత్కరించి వారి కళాసేవను కొనియాడారు. ఈ సందర్భంగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు శ్రీమతి పట్టూరి జయంతిలి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో గురు పూజోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన అన్ని నృత్య అకాడమీలు, గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు అందించిన సహకారం వల్లే ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు.

గురు-శిష్య బంధానికి అద్దం పట్టిన ఈ మహోత్సవం కళాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సాంస్కృతిక వేడుకగా నిలిచిందని పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. రానున్న సంవత్సరాల్లో మరింత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భారతీయ శాస్త్రీయ నృత్య కళలకు విశిష్ట వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.



# గౌరవ వేతనం కోసం ఉపసర్పంచ్‌ల కలెక్టరేట్ ముట్టడి





బాలాపూర్ జులై 28 (వన్ నేషన్): ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసి, ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ అధికారాలను కొనసాగించాలని, నెలకు కనీస గౌరవ వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ ఉపసర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్, మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నాయక్, మహేశ్వరం మండలం అధ్యక్షుడు దేవరంపల్లి దయాకర్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్‌కు ఉన్న జాయింట్ చెక్ పవర్ అధికారాలను ఎట్టిపరిస్థితుల్లోనూ రద్దు చేయకుండా పాత పద్ధతిలోనే జాయింట్ సంతకాల విధానాన్ని కొనసాగించాలని, నిరంతరం సేవలందిస్తున్న ఉపసర్పంచ్‌లకు నెలకు 5 వేల గౌరవ వేతనం, గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సభ్యులకు కూడా నెలకు 3 వేల కనీస గౌరవ వేతనం, గ్రామ పంచాయతీ పరిధిలోని స్టాండింగ్ కమిటీలలో ఉపసర్పంచ్‌లను వైస్ చైర్మన్‌లుగా నియమించి, వారికి తగిన గౌరవం, పంచాయతీ పరిపాలన పరమైన ప్రతి తీర్మానంపై సర్పంచ్, కార్యదర్శితో పాటు ఉపసర్పంచ్‌ల సంతకం కూడా తప్పనిసరి చేయాలని కోరారు.

# అన్ని వర్గాల అభ్యర్థులకు సమానంగా వయోపరిమితి

# పెంచాలి: ఈబీసీ సంక్షేమ సంఘం



హైదరాబాద్, జులై 28 (వన్‌నేషన్): రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల నేపథ్యంలో అన్ని వర్గాల అభ్యర్థులకు సమాన న్యాయం జరిగేలా వయోపరిమితి (ఏజ్ లిమిట్) పెంచాలని ఈబీసీ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో వేలాది మంది నిరుద్యోగులు వయోపరిమితి దాటే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో అన్ని వర్గాల అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించేలా వయోపరిమితిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలవుతున్న నేపథ్యంలో, ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ తదితర అన్ని వర్గాల అభ్యర్థులకు సమానంగా వయోపరిమితి సడలింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనివల్ల ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకుని అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని ఈబీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది.

# ఘనంగా గంగుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు




యాదాద్రి జిల్లా : రామన్నపేట జులై 28, (వన్ నేషన్ ): నకిరేకల్ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామన్నపేట ముద్దుబిడ్డ యువ నాయకులు రామన్నపేట ఆశా కిరణం పల్లివాడ గ్రామ మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు రామన్నపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున వివిధ గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది..


# అధికారుల నియామకం.. ప్రభుత్వ విచక్షణాధికారం

(1వ పేజీ తరువాయి)

నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్ర సుధాకర్ రెడ్డి 10 ఎకరాల బతుకమ్మ కుంటను కబ్జా చేసి అమ్ముకున్నాడు. ఆ తర్వాత కేసీఆర్ అక్కడికి వచ్చి.. విమానం నుంచి పూలు చల్లాడు. పదెకరాల బతుకమ్మ కుంటను కబ్జా చేసి అమ్ముకున్నాక పూల వర్షమే కాదు.. బంగారమే చల్లుతారు. బతుకమ్మ కుంటను బీఆర్ఎస్ నాయకులు కబ్జా పెట్టుకున్నారు.

దానిపై వాళ్లే కోర్టు ధిక్కరణ కేసులు వేశారు. దీనిని ఏవిధంగా చూడాలి?" అని రేవంత్ రెడ్డి నిలదీశారు. హైడ్రా విషయంలో కబ్జాకోరులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. "హైడ్రా మంచి పనులు చేస్తోంది. మా ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రేటెస్ట్ రిఫార్మ్ 'హైడ్రా'. అత్యుత్తమ సంస్థల్లో ఒకటి. ప్రభుత్వ పార్కులు, చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా విధి. ఆ పనిని పకడ్బందీగా చేస్తోంది. ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టింది. గండిపేట చెరువులో ఆక్రమణలు కూలగొట్టింది. అవి పేదోళ్లవా? బతుకమ్మ కుంటను ఆక్రమించుకున్నోళ్లు పేదోళ్లా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పని చేయకుండా హైడ్రాను అడ్డుకునే కబ్జాదారులకు సహకరించవద్దని కోరారు. కబ్జాదారులను కాపాడటానికి డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. "హైడ్రా కార్యాచరణ, బాధ్యతలపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఇంకా పరిశీలించలేదు. ప్రభుత్వపరంగా సమీక్షిస్తాం. కోర్టు ఆదేశాలను, న్యాయస్థానాన్ని గౌరవిస్తాం. భవిష్యత్తులోనూ హైడ్రా పనులను కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు.

# TGLIPC (LIDCAP) స్టేట్ లెదర్ ఆర్టిజెన్స్ కోపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గం



**హైదరాబాద్, జులై 28 (వన్‌నేషన్):** రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన డా. ఆరెపల్లి రాజేందర్ తేదీ 28 జూలై 2026 నాడు మధ్యాహ్నం 3 గంటలకి YMCA సికింద్రాబాద్ లో జరిగిన నూతన కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకుంది. అందులో భాగంగా డా. ఆరెపల్లి రాజేందర్ గారిని ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవాధ్యక్షులుగా పల్లెల వీరస్వామి గారు, డాక్టర్ రాజమౌళి గారు జనరల్ సెక్రటరీగా మొలుగు రాజు, ట్రెజరర్ గా జాన్ దర్శనం తోపాటు వైస్ ప్రెసిడెంట్ లు గా బొజ్జ సైదులు నల్గొండ, చిట్యాల మొగిలి జమ్మికుంట, హమీన్ పూర్ రవీందర్ హైదరాబాద్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మిగతా కార్యవర్గాన్ని సభాధ్యక్షులు డా. ఆరేపల్లి రాజేందర్ గారు త్వరలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని నియమిస్తామని తెలిపారు. కార్యవర్గ ఎజెండా:- 1. లిడ్ క్యాప్ కి కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ డైరెక్టర్ లను నియమించాలి. 2.టీజీఎల్ఐపిసికి 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి. 3.లిడ్ క్యాప్ భూములు రక్షణకు హద్దులు గుర్తించి ప్రహరీ గోడ/ ఫెన్సింగ్ వేయించాలి. 4.లిడ్ క్యాప్ భూములు ఉన్న ప్రతి జిల్లాలో స్టేట్ కమిటీ పర్యటించి మెంబర్షిప్ చేయించాలి అని రాష్ట్ర కమిటీ తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. ఆరెపల్లి రాజేందర్ గారు, పల్లెల వీరాస్వామి గారు, మొలుగు రాజు గారు, జాన్ దర్శనం గారు , బొజ్జ సైదులు గారు, చిట్యాల మొగిలి గారు , రామంచ రాజారామ్ గారు , మడిపల్లి రమేష్ గారు , జన్నే కొండయ్య గారు, నొమరాజు గారు, , శివకుమార్ గారు, కైలాష్ గారు, నల్లా మాణిక్ రావు గారు అడ్వకేట్, గుమ్మడి సతీష్ గారు, కల్కడ గణేష్ గారు, అండుగుల వెంకటేష్ గారు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు అరుదైన గౌరవం

## షాజియా నిఖత్‌కు ప్రతిష్ఠాత్మక "తెలంగాణ హైదరాబాద్ శ్రేష్ఠ బ్రాండ్ పురస్కారం"




**హైదరాబాద్, జులై 28 (వన్‌నేషన్):** సమాజాభివృద్ధి, మహిళా సాధికారత, సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీమతి షాజియా నిఖత్కు "సమాజాభివృద్ధిలో దూరదృష్టి కలిగిన మహిళా నాయకురాలు" విభాగంలో ప్రతిష్ఠాత్మక "తెలంగాణ -- హైదరాబాద్ శ్రేష్ఠ బ్రాండ్ పురస్కారం -- 2026" ప్రదానం చేశారు.



హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులను సత్కరించారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న షాజియా నిఖత్ సేవలను గుర్తించి ఈ అరుదైన గౌరవాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షాజియా నిఖత్ మాట్లాడుతూ, ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోందని, సమాజ సేవనే తన జీవిత లక్ష్యంగా భావిస్తూ భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువయ్యే సేవా కార్యక్రమాలను చేపడతానని తెలిపారు. సామాజిక సేవా రంగంలో ఆమె చూపుతున్న అంకితభావం, నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు లభించిన ఈ గుర్తింపు ఎంతో గర్వకారణమని పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ పురస్కారం ఆమె సేవా ప్రయాణానికి మరో మైలురాయిగా నిలవడంతో పాటు, యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు.

# రైతుల్ని ఆదుకుంటాం..

(1వ పేజీ తరువాయి)

నమోదు కావాల్సి ఉండగా, 55.1 సెంటీమీటర్ల మేరకు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. అంచనాలకుమించి ఎల్‌నినో ప్రభావం ఉండనుందన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం అన్ని జిల్లాల్లోనూ ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ముఖ్యంగా పశ్చిమగోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకుంటాయని అధికారులు చెప్పారు.

### లక్షల హెక్టార్లపై ప్రభావం

2.78 లక్షల హెక్టార్లలో పత్తి, 1.07 లక్షల హెక్టార్లలో వరి పంటపై ఎల్‌నినో ప్రభావం చూపుతుందని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో వరికి ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉందని వివరించారు. సీఎం స్పందిస్తూ, వంశధార నుంచి నీరు అందుబాటులోకి వస్తే ఆ నీటిని సద్వినియోగం చేసుకుని పంటలను కాపాలని ఆదేశించారు. రాష్ట్రంలో 122 తీవ్ర ప్రభావిత మండలాలను గుర్తించామని అధికారులు వివరించగా, ఆ మండలాల్లో బోర్లు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే అంశంపై ఆగస్టు 3 నుంచి రైతులకు అవగాహన కార్యక్రమాలు, వరికి ప్రత్యామ్నాయ పంటలు, అత్యవసర విత్తన ప్రణాళికను రూపొందించినట్లు అధికారులు చెప్పారు.

# రామన్నపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు

## ఎస్ఐ గోపాతి సతీష్



**యాదాద్రి జిల్లా: రామన్నపేట జులై 28 (వన్ నేషన్ ):** మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని రామన్నపేట ఎస్ఐ గోపాతి సతీష్ పిలుపునిచ్చారు.

తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టిజిఏఎన్‌బి) ఆధ్వర్యంలో మంగళవారం రామన్నపేటలో మాదక ద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. Say No to Drugs Say Yes to Life అనే నినాదాలతో బ్యానర్లు ప్రదర్శిస్తూ ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం కుటుంబాలను, సమాజాన్ని, యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, అలాంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్‌ఫ్రీ నంబర్ లేదా 8712671111 వాట్సాప్ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు.

అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్తా వద్ద ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరిస్తూ, వాహనదారులకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అదే సమయంలో వాహనాల పత్రాలను పరిశీలిస్తూ ప్రత్యేక వెహికల్ చెకింగ్ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు.

డ్రగ్స్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి సామాజిక రుగ్మతలను అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ గోపాతి సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేందర్, పిసి స్వామి నాయక్, రాఘవేంద్ర, కృష్ణమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.

# 167వ ఆదాయపు పన్ను దినోత్సవ వేడుకలు విజయవంతం

## ప్రజాసేవ, పర్యావరణ పరిరక్షణ, పన్ను చైతన్యానికి పెద్దపీట



**హైదరాబాద్, జులై 28 (వన్‌నేషన్):** 167వ ఆదాయపు పన్ను దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్--తెలంగాణ ప్రాంత ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో పక్షం రోజుల పాటు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ప్రధాన ప్రధాన ఆదాయపు పన్ను కమిషనర్ లిశ్రీ సురేష్ బత్తినిలి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ వేడుకలు ప్రజాసేవ, పన్ను చైతన్యం, ఉద్యోగుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత వంటి అంశాలను ప్రతిబింబించాయి.

వేడుకలలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఆదాయపు పన్ను శాఖ కార్యాలయాలు, నివాస సముదాయాల పరిసరాల్లో నివాస సంక్షేమ సంఘాల సహకారంతో విస్తృత స్థాయిలో లిపరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శాఖ కార్యాలయాల్లో పాత రికార్డులు, పనికిరాని సామగ్రి, విద్యుత్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగిస్తూ పరిశుభ్రమైన, పర్యావరణహిత కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

పన్ను చెల్లింపుదారుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రధాన కేంద్రాల్లో లి52 పన్ను అవగాహన కార్యక్రమాలులి నిర్వహించారు. ముఖ్యంగా న్యాయశాస్త్రం, వాణిజ్య విద్యార్థులకు పన్నుల ప్రాముఖ్యత, దేశ నిర్మాణంలో వాటి పాత్రపై ప్రత్యేక అవగాహన కల్పించారు.

ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన క్రీడా ఉత్సవాలు ఉత్సాహభరితంగా సాగాయి. 200 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమాలు పరస్పర స్నేహభావం, జట్టు స్ఫూర్తిని మరింత బలోపేతం చేశాయి. మహిళా ఉద్యోగుల సంఘం సహకారంతో నిర్వహించిన లిఆయ్కర్ పరివార్ మేళాలిలో స్వయం సహాయక సంఘాలు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, గిరిజన ఉత్పత్తుల సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించే అవకాశం పొందాయి. దీంతో స్వయం ఉపాధి, స్థానిక కళాకారులకు ప్రోత్సాహం లభించింది.

"పన్నుల ద్వారా దేశ నిర్మాణం -- నీటి సంరక్షణతో భావి నిర్మాణం"లి అనే సందేశంతో చేపట్టిన వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని శాఖ కార్యాలయాల్లో 31 వర్షపు నీటి సంరక్షణ గుంతలు నిర్మించారు.

జూలై 24న జరిగిన ప్రధాన వేడుకలకు తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ కేంద్ర అప్రమత్తత కమిషనర్, మాజీ కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి అధ్యక్షుడు లిశ్రీ కె.వి. చౌదరిలి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లి12 మంది అధికారులకు ప్రతిభా పురస్కారాలులి అందజేశారు. పన్నుల వసూళ్లలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించే లి"ఛాంపియన్స్ ఐడియా ట్రోఫీ"ని కూడా ప్రదానం చేశారు. అదేవిధంగా శాఖ కార్యకలాపాలను ప్రతిబింబించే లి"టాక్స్ స్పార్క్"లిలి మాసపత్రికను గవర్నర్ ఆవిష్కరించారు. వేడుకల కొనసాగింపుగా భారత రెవెన్యూ సేవ నుంచి పదవీ విరమణ పొందిన సీనియర్ అధికారులతో లి"విరాసత్"లి పేరుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 1955 బ్యాచ్ నుంచి ఇటీవలి బ్యాచ్ వరకు సుమారు 65 మంది మాజీ అధికారులు పాల్గొని తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు శాఖ అభివృద్ధికి విలువైన సూచనలు చేశారు.

167వ ఆదాయపు పన్ను దినోత్సవ వేడుకలకు ముగింపుగా జూలై 27న ఆదాయపు పన్ను వినోద సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంప్రదాయ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఈ పక్షం రోజుల వేడుకలు ప్రజాసేవ, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన, పర్యావరణ పరిరక్షణ, పన్ను చైతన్యం, ఉద్యోగుల సంక్షేమం, సుస్థిర అభివృద్ధి పట్ల ఆదాయపు పన్ను శాఖ నిబద్ధతను మరోసారి చాటిచెప్పాయని అధికారులు తెలిపారు. దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా శాఖ తన సేవలను మరింత విస్తరిస్తుందని పేర్కొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**